


# దేవుడు

- ప్రతాప వెంకట సుబ్బారాయుడు

ఋష్యమూక పర్వత ప్రాంతంలో అనంతుడు, అచ్యుతుడు అనే ఇద్దరు స్నేహితులుండేవారు. ఇద్దరూ బీద వారే. సంసార సాగరాన్ని ఈదలేక తల్లడిల్లిపోతుండేవారు. ఒకనాటి రాత్రి అనంతుడు, అచ్యుతుడు తమ ఇళ్ళ నుంచి పారిపోయారు.

అనంతుడు విష్ణుమూర్తి కోసం చిట్టడవి లోపలికంటా వెళ్ళి తపస్సు మొదలుట్టాడు. ఒకవేళ భగవంతుడు ప్రత్యక్షమైతే తన దరిద్రం తీరిపోయేలా వరం కోరుకో వాలని అతని ఇచ్ఛ.

అచ్యుతుడు చాలాదూరం ప్రయాణించి పట్నం చేరుకున్నాడు. అక్కడి వ్యాపారుల వద్ద ఓపికగా, ఒద్దికగా పనిచేస్తూ వ్యాపార కిటు కులు నేర్చుకుని కొంతకాలానికి తన ఊరికొచ్చి చిన్నగా వ్యాపారం ప్రారం భించాడు. ఊరి వాళ్ళందరితో కలుపుగోలుగా వుంటూ వాళ్ళకి కావాలసిన వస్తువులు అతి తక్కువ సమయంలో వారికందజేస్తూ అనతికాలంలోనే అభివృద్ధినొం దాడు. భార్యా పిల్లలతో సుఖంగా బతకసాగాడు.

ఇది జరిగిన చాలా కాలానికి ఆ ఊరికి తిరిగి వచ్చాడు అచ్యుతుడు. బాగా పెరిగిన గడ్డంతో, బక్కపడిపోయిన దేహంతో వచ్చిన అచ్యుతుణ్ణి ఎవరూ గుర్తు పట్టలేదు. అచ్యుతుడే, అనంతుడికి తనని తాను పరిచయం చేసుకుని నువ్వు ఇంతలా ధనం ఎలా సంపాదించావు అనంతా? అని అడిగాడు.

దానికి తను పట్నం వెళ్ళి వ్యాపారుల వద్ద సులువులు నేర్చుకుని, వాటి ద్వారా తమ ఊరిలో అంచెలంచెలుగా ఎలా ఎదిగిందీ చెప్పి నువ్వు పారిపోయి ఎక్కడికి వెళ్ళావు అని అచ్యుతుణ్ణి అడిగాడు.

నేను అడవిలో భగవంతుడి కోసం తపస్సు చేయడం ప్రారంభించాను. ఏళ్ళు గడుస్తున్నా భగవంతుడి జాడ లేదు. అప్పుడు ఓ సాధువు నా దగ్గరకొచ్చి తుచ్ఛమైన ధనం కోసం ప్రార్థిస్తే భగవంతుడు ప్రత్యక్షమవడు. కేవలం ముక్తి కోసంమైతేనే కరుణిస్తాడు. నువ్వు లోకం నుండి పారిపోయి వచ్చినవాడివి, పిరికివాడివి పో, వెళ్ళిపో అని కసురుకుని పంపించేశాడు అని చెప్పాడు విచారంగా.

నిజమే, ఇన్నాళ్ళూ అడవిలో వుండి నువ్వు సాధించినదేమిటి? మనిషికి అతి విలువైన జీవితాన్ని కోల్పోయావు. నీ వాళ్ళ అభిమానానికి, ప్రేమకి దూరమయ్యావు. ఏదైనా కష్టపడి సాధిస్తేనే తృప్తి. అయాచితంగా పొందాలనుకోవడం మూర్ఖత్వం. నువ్వు నాలా వ్యాపారం ప్రారంభించు సలహాలిచ్చి సహాయం చేస్తాను అన్నాడు అనంతుడు.

ఇన్నాళ్ళు తపస్సు చేశాక ప్రత్యక్షమైన దేవుడివిరా నువ్వు. నువ్వు చెప్పినట్టే వ్యాపారం ప్రారంభించి శ్రద్ధగా, జాగ్రత్తగా చేసుకుంటూ అన్నాడు కృతజ్ఞతా పూర్వకంగా స్నేహితుడి చేతులు పట్టుకుని అచ్యుతుడు.